354
1508

ಕಲಿಯೋಣ


ಡಾ॥ ಎಸ್.ಗಂಗಪ್ಪ



ಪಾಠ-1
ಗಂಗ-ಕಲಿ
249

1354

1558



ಬಾಡಿಗೆಯಂಗಡಿ

ಡಾ॥ ಎಸ್.ಗಂಗಪ್ಪ

1618
ತಿ.ನ.ಸ.
2 ಯ

బాలగేయాలు

MEMORIAL LIBRARY
ACC. NO. 2509
DATE
GUDDAPAH.

డా॥ ఎస్. గంగప్ప, ఎం.ఏ., పిహెచ్.డి.

బాలగేయాలు

రచయిత :

డా॥ ఎస్. గంగప్ప, ఎం.ఏ., పిహెచ్.డి.

ఆంధ్రోపన్యాసకులు, నాగార్జున విశ్వవిద్యాలయం,

నాగార్జున నగర్ 522 510, గుంటూరు జిల్లా

© డా॥ ఎస్. గంగప్ప

ప్రథమ ముద్రణ : ఆగస్టు 1981

ప్రతులు : 1000

వెల : రూ. 5/—

ముఖ చిత్రం : అనామిక (సం॥ శ్రీమతి బి. విజయలక్ష్మీరాజ్) సౌజన్యంతో

అక్షర చిత్రణ : శ్రీ నాగుల్, మంగళగిరి.

ప్రతులకు :

శశి ప్రచురణలు,

C-73 శ్రీనివాస నగర్, గుంటూరు-522 006.

నవోదయ పబ్లిషర్స్,

ఏలూరు రోడ్, విజయవాడ-2,

అరండల్‌పేట, గుంటూరు-2.

ముద్రణ : వైష్ణవి ప్రింటర్స్, గుంటూరు-1.

Paper was made available by the Govt. of India at Concessional rates

1538

విషయానుక్రమణిక

1. అందమైన బాలలం
2. ఆకాశవాణి
3. జీవికానికో లక్ష్యం
4. ఇది దాచుకొనే తిరు
5. ఆనందం కూర్చాలి
6. మా చిట్టి మల్లెపువ్వు
7. బామ్మా బామ్మా కథచెబుదూ
8. అంతర్జాతీయులం మేము
9. దూరదర్శిని
10. తోకలేని పిట్ట
11. తెలుగుబాల
12. భారతీయబాల
13. ఆలరి పిలలం
14. మానవతా వాదులం
15. దాతలం
16. టెలిఫోను
17. టెలిగ్రామ్
18. చిన్నారి
19. విరిబాలను
20. కొవ్వొత్తి
21. మనస్సు లలితం
22. కిసానులం
23. జవానులం

C.P. BROWN
MEMORIAL LIBRARY
Acc No. 2409
Date 1538
CUDDAPAH.

24. కష్టజీవులం

25. విమానం

26. శ్రామికులం

27. జయమ్ము నీకు తెలుగుతల్లి

28. రైలు

29. విద్య విలసిల్లాలి

30. వందనం పాఠశాలామతల్లీ

31. గడియారం

32. విద్యుత్తు

33. ఫాన్

34. జనతా బస్సు

35. ఆహా అద్భుతం

36. కలసి ఆడుదాం

37. సమానమే

38. సేవాపరులం

39. వందనం కళాశాలామతల్లీ

40. సినిమా

41. జేజేలు మా పాఠశాలా

42. వందనమమ్మా పాఠశాలా

43. అంతరిక్ష యానం

44. పరులకోసమే

45. చిట్టి చీమ

46. తాతకు దగ్గులు

47. మనకోసమే

48 ఆరోగ్యమే మహాభాగ్యం

ముందు మాట

ఆచార్య తూమాటి దొణప్ప, ఎం.ఏ., పిఎచ్.డి
తెలుగు శాఖాధ్యక్షులు, నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510

మన విద్యావిధానం మన అవసరాలకూ, మన పరిసరాలకూ అనుగుణంగా లేదని అందరూ అంటున్నదే; అందుచేత దీనిని ఊచ ముట్టుగా సంస్కరించాలని అందరూ అంగీకరిస్తున్నదే అయితే, ససియైన విధానాలను రూపొందించటంలోగాని, సరియైన రీతిలో వాటిని ఆచరణలో అమలుపరచడంలోగాని మన నిర్లక్ష్యతలకూ, నిర్దేశ పలకూ సమస్యలపట్ల సవివరగాహనా, సమగ్ర దృక్పథమూ, శాస్త్రీయ సమన్వయమూ లేంతగా ఉన్నట్లు కన్పించదు ఇన్ని ఉన్నా చిత్తశుద్ధి కొరవడితే లక్ష్యసిద్ధి కలలోని మాట!

మన ఉన్నత విద్యారంగం ఒక ప్రయోగశాల. అంతా పాలకుల చిత్తం; పాలితుల భాగ్యం. మన విధానాలు, సాధనాలూ రాజ్యచక్రం పట్టిన వ్యక్తుల, లేక ారి యిచ్ఛకాల సలహాదారుల ఇచ్చవచ్చిన తీరులో ఏటేటా మారిపోతుంటాయి. ిక్కడిదొక కొంత, యిక్కడిదొక కొంత, వెరసి మన విద్యావిధానం ఒక అతుకుల కొంతగా, గతుకుల పుంతగా సిద్ధమయింది.

పై చదువుల విషయమే ఇలా అనిశ్చితంగా అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు న్నల చదువు సంధ్యల విషయం చెప్పనక్కరలేదు. ఒక ముద్దూముచ్చటాలేదు. ఒక పరదా సంబరమూలేదు, ఎంతసేపూ గుంట ఓనమాలు దిద్దించడమో, పలకా బలపమూ పట్టించడమో, డాడీ, మమ్మీ అన్న చిలకపలుకులు పలికించడమోచేసి మన కర్తవ్యం ర్తి అయిందని చేతులు దులుపుకొంటున్నాం. మహా అయితే బాలలు భావి రాలన్న బడాయికితాబు లిస్తున్నాం. వారిని గాలికీ ధూళికీ వదిలేస్తున్నాం.

సాహిత్య పరంగానూ మనది పాత బాణీయే! ఎక్కడచూచినా పెద్దలగొడవలు, గడలు తప్ప పిన్నల సంగతి పట్టించుకోరు. బాల సాహిత్యానికి ఇపుడిపుడే మంచి

గడియలు వస్తున్నవి సాహిత్య స్రష్టల చూపును ఆకర్షిస్తున్నది బాల సాహిత్య సృష్టి అంత సులువైన పనికాదు. బాలల అంతస్తుకు దిగి వచ్చి వారి మన స్థాయికి అనురూపంగా రచనలు చెయ్యడం ప్రత్యేక కృషివల్లనే సాధ్యమవుతుంది

విమర్శనాత్మక రచనలలోనేకాక, సృజనాత్మక సాహితీ సృష్టిలోను చేయివేసి సేవా సనిపించుకొన్న రచయిత డా॥ గంగప్ప బాలసాహిత్య సృష్టిలోనూ ఉదత భక్తిగా పాలుపంచుకుంటున్నారు. అంతర్జాతీయ బాలల సంవత్సరంలో గంగప్ప చేసిన కృషికి ఫలమీ "బాలగేయాలు" సంపుటి ఇందు 48 ఖండికలున్నాయి. పాడుకోవడానికీ, ఆడుకోవడానికీ పనికి వచ్చే తీరులో వీటిని తీర్చారు; ఆటపాటలతో పిల్లలకు చదువు నంధ్యలు నేర్పవచ్చునని నిరూపించారు

పసి పిల్లలకు అనుక్షణమూ అనుమానాలే. ఆదేమనీ, ఇదేమనీ తమ తల్లి దండ్రులనూ, ఇరుగు పొరుగు పిన్న పెద్దలనూ అడుగుతుంటారు. ఈ ఆకాశం నీలంగా ఎందుకుందనీ, నిప్పు ఎందుకు కాలుతుందని, పిట్టల్లాగా మనుషులు ఎందుకు ఎగరలేరనీ, మొక్కలు పైకే ఎందుకు పెరుగుతాయనీ ఇలా సవాలక్ష ప్రశ్నలు వేస్తుంటారు.సాధారణంగా పెద్దలు వీటికి జవాబులు చెప్పరుసరికదా చీదరించుకుంటారు లేదా వినీ విననట్లు ఊరకుంటారు లేదాఅది అంతేలే అని పులిమిపుచ్చుతారు.

అదేదో తెలుసుకోవాలని పిల్లలు ఉబలాటపడే అనేకాంశాలను గంగప్ప గేయ రూపంలో పొందుపరిచారు. పిల్లలలో దేశభక్తిని, కలుషగోలు తనాన్ని, క్రమ శిక్షణనూ పెంపొందించడానికి అనువైన గేయాలను సైతం సంతరించారు. ఈ కృషిని అందరూ హర్షిస్తారనీ, అభినందిస్తారనీ ఆసిస్తున్నాను—

(సం) తూమాటి దొణప్ప

ప్రస్తావన

1979 అంతర్జాతీయ బాలల సంవత్సరం 1979 జనవరి మొదటి తారీఖున మా పిల్లలు కొత్త సంవత్సరం వేడుక జరుపుకొంటూండగా అలవోకగా "అందమైన బాలలం" అనే గేయరచన చేశాను పిల్లలు పాడి ఆనందించారు అలాగే వంద గేయాలు రచన చేయదలచాను కానీ 48 గేయాలతో నా రచన ఆగిపోయింది అనుకోని నా కంటిజబ్బువల్ల. వీటిలో కొన్ని పత్రికల్లో ప్రకటించబడ్డాయి. ఇన్నాళ్ళకు పుస్తక రూపంలో ముచ్చటగా ముస్తాబై వస్తున్నందుకు సంతోషిస్తున్నాను.

ఈ గేయ రచనలో ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించాను ప్రకృతి, ప్రకృతి లోని వస్తువులు, ప్రాణులు, వైజ్ఞానిక రంగంలో మనం సాధించిన ప్రగతి, యంత్రాలు మొదలైన వాటి సంగతులు చెబుతూనే నీతిని, సందేశాన్ని చివరిచరణంలో వివరిస్తూవచ్చాను పిల్లలు మెలగవలసిన తీరుతెన్నుల్ని, అలవరచుకోవలసిన గురుభక్తినీ, దేశభక్తినీ, పెంచుకోవలసిన మంచినీ, మానవతనూ స్పష్టంచేశాను.

బాల రచనలుచేయడం అంత సులభమైన పనికాదు. తేటతెలుగులో చెప్పాలని ప్రయత్నించాను. కానీ అక్కడక్కడా సమాసాలు దొర్లడం తటస్థించింది. అలవోకగా వచ్చిన వాటిని అలాగే ఉంచాను.

కోరిన వెంటనే ముందుమాటలు అందించిన పూజ్యులు ఆచార్య తూమాటి దొణప్పగారికీ, ముద్రణకు కొంతవరకు ఆర్థిక సాహాయ్యం గావించిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖవారికీ, అడిగినదే తడవుగా ముఖపత్రం బ్లాకును దయతో ఇచ్చిన అనామిక పత్రికా సంపాదకురాలు శ్రీమతి బి విజయలక్ష్మీరాజ్‌గారికీ, కొన్ని గేయాలను ప్రకటించిన పత్రికాధిపతులకూ-నా కృతజ్ఞతలు

ముఖపత్రం అక్షర చిత్రణచేసిన శ్రీ నాగుల్ (మంగళగిరి), బ్లాకు తయారీలో సహకరించిన శ్రీ అబ్దుల్‌రజా హుసేన్ (పరిశోధక విద్యార్థి), ప్రూఫులు దిద్దడంలో సహకరించిన పోసా కృష్ణమూర్తి (పరిశోధక విద్యార్థి), శుద్ధప్రతి సిద్ధంచేసిన చి॥ గుమ్మా సాంబశివరావు (పూర్వ విద్యార్థి), చక్కగా ముద్రించిన వైష్ణవీ ప్రింటర్స్ (గుంటూరు) అధిపతి శ్రీ భమిడిశెట్టి రాజేంద్రప్రసాద్ – వీరందరికీ నా అభినందనలు.

డా॥ ఎస్. గంగప్ప.

అంకితం

అల్లరి చిల్లరికి నెలవులు

ఆనందపు అర్ణవాలు

మమతా మకుకార మరందాలు

నిండిన అందచందాల పూలు

ప్రపంచంలోని సమస్త బాలలు

వారికి అంకితం బాలగేయాలు

—— డా: ఎస్. గంగప్ప

అందమైన బాలలం

అందమైన బాలలం-ఆ

నందమైన బాలలం ॥అందమైన॥

రంగురంగుల మెరిసే పువ్వాలం

ఖంగుఖంగున ప్రమోగే మువ్వాలం ॥అందమైన॥

కిలకిల పలికే చిలకలం

గలగల కులికే వలపులం ॥అందమైన॥

ముద్దు ముద్దుగా మురిసే చిట్టిపొరులం

పెద్దల కలలను పండించే భావిపౌరులం ॥అందమైన॥

భారత జాతిసీతి రక్షకులం

భారతాభివృద్ధి సంరక్షకులం ॥అందమైన॥

1-1-1979

ఆకాశవాణి

అబ్బాయిలూ విన్నారా
అమ్మాయిలూ కొన్నారా

వింతలు–వింతలు–మన
చెంతనె చెంతనె ॥అబ్బాయిలూ॥

మీట నొక్కితే చాలు
మాటలు కతలూ వినిపిస్తాయి ॥అబ్బాయిలూ॥

మీట నొక్కినంతనే
ఆటలు పాటలు హాయి నిస్తాయి ॥అబ్బాయిలూ॥

మీట నొక్కిన వెంటనే
నాటకం నటనలు ఆనందాన్నిస్తాయి ॥అబ్బాయిలూ॥

మీట నొక్కిన క్షణాన
ఎక్కడెక్కడి వార్తలో ఇట్టె వినిపిస్తాయి ॥అబ్బాయిలూ॥

దూరం కాలం ఒకటయ్యాయి
దూసుకె మన చెంతకు వచ్చాయి ॥అబ్బాయిలూ॥

2-1-1979

జీవితాని కో లక్ష్యం

పిట్టలు పిట్టలు_ఆకాశంలో
పిట్టలు పిట్టలు ॥పిట్టలు॥

బారులు బారులుగ పోతున్నాయి
దారులు దారులు చూపుతున్నాయి ॥పిట్టలు॥

సీలిసీలి మొయిళ్ళు నింగిని వెలిశాయి
పాలలాంటి పిట్టలు పసందుగా వెలిగాయి ॥పిట్టలు॥

స్వేచ్ఛగాను బతుకుతాయి
స్వతంత్రంగా ఉంటాయి ॥పిట్టలు॥

అయినా ఉన్నది జీవితాని కోలక్ష్యం
అదే వాటి జీవిత గమ్యానికి సాక్ష్యం ॥పిట్టలు॥

3_1_1979

ఇది దాచుకునే తీరు

చూశారా ఈ వింత
కన్నారా మనచెంత ॥చూశారా

అది చక్కటి బొమ్మ
అందమైన బొమ్మ ॥చూశారా

మరతిప్పిన తిరుగును మనవైపు
మరలతిప్పిన తిరుగు తనవైపు ॥చూశారా

పైసలు పావలాలు చల్లగాను మింగుతుంది
పెద్ద చిన్ననోట్లను మెల్లగాను మెసవ్రుతుంది ॥చూశారా॥

పొట్టనిండినట్లు పోల్చి మరతిప్పిన
ఒట్టుగా మనకిస్తుంది చప్పున ॥చూశారా॥

ఇది దాచుకొనే తీరు మంచిది పెక్కింటిలో
ఇలాపెరుగుతాయి అంకెలు మనలక్కొంటులో ॥చూశారా॥

4-1-1979

ఆనందం కూర్చాలి

అమ్మ కొట్టింది
నాన్న తిట్టాడు ॥అమ్మ॥

అంబమైన బొమ్మ లాంటి చిట్టి
హంసలాంటి తెల్లటి పావడాగట్టి
పాడు చేసుకొంది బురదమెట్టి
పావడాను పాప - గట్టిగా ॥అమ్మ॥

అచ్చెరువు గొలిపే గడుగ్గాయి చిట్టి
అట్టె పట్టబోగా తుర్రుమందిపిట్టి
చుట్టూ తిండికి తిరిగే చీమనుపట్టి
కుట్టగా నేర్కేసి కసిగా కొట్టింది ॥అమ్మ॥

హాయిగాను మనము బతకాలి
అక్కాయి అన్నాయిలతో మెలగాలి
నేస్తాలతో గొడవ లేక తిరగాలి
అమ్మా నాన్నలకి ఆనందం కూర్చాలి ॥అమ్మ॥

5-1-1979

మాచిట్టి మల్లెపువ్వు

మాచిట్టి మల్లెపువ్వు-మా మంచి
పరిమళాలు రువ్వు ॥మాచిట్టి॥

మోము చంద్రబింబం
అంటే తగని కోపం
తెలిసిండేమో బండారం ॥మాచిట్టి॥

చల్లటి వెన్నెల చిరునవ్వు
మళ్లీ చందమామ గుర్తొచ్చి
కళ్ళ నవ్వుతుంది చిరునవ్వు ॥మాచిట్టి॥

చిట్టి కళ్లు మిణుకు మిణుకుమనే చుక్కలు
చంద్ర బింబంలో కెలా వస్తాయి చుక్కలు ?
చిట్టి చిందించింది చిరునవ్వులు పెక్కులు ॥మాచిట్టి॥

బుగ్గలు గులాబీ మొగ్గలు
పెదినులు దొండపండులు
చొంగ తేనెల సోనలు ॥మాచిట్టి॥

మాచిట్టి రబ్బరు బొమ్మేగాని కళ ఉంది
మాచిట్టి రంగారు బొమ్మేగాని కాంతి ఉంది
మాచిట్టి కదిలే బొమ్మే గనుక జీవముంది ॥మాచిట్టి॥

6-1-1979

బాలగేయాలు

బావమ్మా బావమ్మా కథ చెబుదూ!

బామ్మా బామ్మా కథ చెబుదూ
బావను గూర్చిన కథ చెబుదూ ॥బామ్మా॥

సూటూ బూటూ వేస్తాడా
సుందరంగాను ఉంటాడా ॥బామ్మా॥

చక చక చక నడుస్తాడా
పక పక పక నవ్వుతాడా ॥బామ్మా॥

మంచిని పెంచే కవితలు రాస్తాడా
మనిషి మనుగడ కథలు చెబుతాడా ॥బామ్మా॥

మాయా మర్మం లేనివాడేనా
మమతా మమకారం ఉన్నవాడేనా ॥బామ్మా॥

అహంకారం లేనివాడేనా
సహకారం కలిగినవాడేనా ॥బామ్మా॥

7-1-1979

అంతర్జాతీయులం మేము

చిట్టి పొట్టి పిల్లలం
చింతలేని పిల్లలం ॥చిట్టి॥

జాతిమతాలు లేవు మాకు
కులవర్ణాలు లేవు మాకు ॥చిట్టి॥

మానవత మా జాతి
మమతయే మా మతం
జాలి తలచటం మా కులం
కరుణ చూపడం మా వర్ణం ॥చిట్టి॥

మాకు కలన్న సమతలు
మాకు లేవు సీమలు ॥చిట్టి॥

జాతీయులమే కాము – అంత
ర్జాతీయులం మేము ॥చిట్టి॥

8_1_1979

C.P. BROWN
MEMORIAL LIBRARY
ACC NO 249
DATE
CUDDAPAH.

దూరదర్శిని

సినిమానా ఇది కాదు

నాటక మసలే కాదు ॥సినిమానా॥

ఎక్కడికో వెళ్లే పనిలేదు

ఉన్నచోటనే చూడవచ్చు ॥సినిమానా॥

అరుదైన రంగుల బొమ్మలు దర్శనమిస్తాయి

ఆటలు పాటలు మాటలు మురిపిస్తాయి ॥సినిమానా॥

చెవి కింపైన పాటలు

మనసు కింపైన ఆటలు ॥సినిమానా॥

బోరు కొట్టదుగా కించిత్తూ

ఆనందం మనది యావత్తూ ॥సినిమానా॥

మన పైసా లేమీ పోవు

పోతే నాన్నవే పోతాయి ॥సినిమానా॥

ఇదంతా మానవ మేధ - సాధించిన

శాస్త్ర విజ్ఞానపు గాధ ॥సినిమానా॥

9-1-1979

శాలగేయాలు

తోకలేని పిట్ట

తోకలేని పిట్ట ఇది
తొంబై ఆమడ పోతుంది
జీవం లేని పిట్ట ఇది—స
జావుగా వస్తుంది ॥తోకలేని॥

వేచి ఉంటారు వలచినవారు
కాచి ఉంటారు కావలసినవారు
కొందరికి మోదం - మరి
కొందరికి ఖేదం ॥తోకలేని॥

కమ్మని కలయిక కొందరికి - విర
హమ్మ మిగులు మరికొందరికి
నమ్మలేని వింతలు కొందరికి - ఆశ
వమ్మ చేసే వెతలు మరికొందరికి ॥తోకలేని॥

సువార్తలు తెస్తుంది - ఏ
సువార్తలు తెస్తుంది - అల్లా
వార్తలు తెస్తుంది - ఎల్లా
వారలు తెసుంది ॥తోకలేని॥

10-1-1979

తెలుగు బొ ల

తెలుగు బాలను నేను - తేట
తెలుగు బాలను నేను ॥తెలుగు॥

తెలుగు తేట

వెలుగు బాట

కలుగు తోట - ఆడే
తెలుగు పాట ॥తెలుగు॥

జిలుగు మూట

కలుగు నోట - పాడే
తెలుగు నీటు ॥తెలుగు॥

పలుగు పోటు

కలుగు చోట - కులికే
॥తెలుగు॥

11-1-1979

భారతీయ బాల

బాలను నేను—భారతీయ

బాలను నేను ॥బాలను॥

అమేయ జ్ఞానమూని సమధిష్ఠిత తపోవనాలు

అనంత ప్రభూత హోమాగ్ని ధూప మాలికలు

సర్వజాతి మత సంస్కృతి సమ్మేళనాలు ॥బాలను॥

గంగా కృష్ణా గోదావరీ నదులు

కొరతలేని సిరుల నొసగు పెన్నిధులు

వైపరీత్యము లేకున్న బీదతనము వదులు ॥బాలను॥

స్వార్థ రహిత త్యాగ భోగాలు ఒకనాడు — ని

స్వార్థ పరత పరగవలయు నేడు

సార్థకత ప్రగతి కలుగునేడు నేడు ॥బాలను॥

12-1-1979

అల్లరి పిల్లలం

అల్లరి పిల్లలం—అంతమైన

అల్లరి పిల్లలం ॥అల్లరి॥

ఆడా మగా తేడా లేక

బెల్ బాటమ్ మాకు సూటు ॥అల్లరి॥

తడిలేని పొడి గిరజాల జుత్తు

అంటగించేది మాకు నీటు ॥అల్లరి॥

గంభీరానికి ఎత్తుపదమ్ము జోళ్లు

మూకాళ్ళకు చక్కని తోడుపాటు ॥అల్లరి॥

13-1-1979

మానవతా వాదులం

మానవతా వాదులం

మంగళ ప్రదాతలం ॥మానవతా॥

మంచిని పెంచి ప్రోదిచేస్తాం

చెడ్డని గోతిలో పాతేస్తాం ॥మానవతా॥

అసలు సిసలైన మొక్కల్ని పెంచుతాం

నకిలీ కలుపు మొక్కల్ని తుంచుతాం ॥మానవతా॥

అభ్యున్నత పరుల్ని చిన్నవారైనా ఆదరిస్తాం

అణచివేత దారుల్ని ఎంతవారైనా ఎదిరిస్తాం ॥మానవతా॥

ఆనందం అర్ణవమైన లోకాలకు నిచ్చెనవేస్తాం

నిర్వి మరహంకారగృహాల తలుపులుమూస్తాం॥ మానవతా॥

14-1-1979

దాతలం

దాతలం—కొంతి ప్ర

దాతలం ॥దాతలం॥

ఉన్నది ఏదైనా ఇచ్చేస్తాం-లే
ఉన్నది ఎవరినుంచైనా గ్రహిస్తాం
సమ సమాజ నిర్మాతలం
జాతికి నీతి ప్రదాతలం ॥దాతలం॥

ఉన్నవారు ఉలికిపడ పనిలేదు
లేనివారు లేనడి పడ పని లేదు
ఉన్నవారి కలిమి లేనివారిది
లేని వారి లేమి కలుగు వారిది ॥దాతలం॥

ప్రతిఘటనకు వ్యతిరేకులం-ప్ర
గతికి మార్గోప దేశకులం
కష్టసుఖాలకు బంటులం
వెలుగు నీడలకి జంటలం ॥దాతలం॥

15-1-1979

టెలిఫోను

రింగు చేస్తే చాలు

రింగు రింగున మోగుతుంది

హాలో హలో అంటేచాలు

అవతలి గొంతు వినిపిస్తుంది ॥రింగు॥

ఇష్టం తెలుపవచ్చు విషయాలు

అష్టం చేయవచ్చు నిర్ణయాలు ॥రింగు॥

నిత్య వ్యవహారాలు నిముషాన

అత్యంతావసరాలు అచిరాన

సాగించవచ్చు సులభాన

సాధించ వచ్చును సుఖాన ॥రింగు॥

ఇది సర్వజనాళికి సులభం

చేకూరుస్తుంది లాభం

ఇది శాస్త్ర విజ్ఞానం

ఇది మన మేధోజ్ఞానం ॥రింగు॥

16-1-1979

టెలిగ్రామ్

కట్ట కట్ట కడకట్ట అని మోగుతుంది
టు టు టు

పట్టు పట్టు పట్టుమని కబు రందిస్తుంది ॥కట్ట॥
టు టు టు

అత్యవసర వార్తలు

అనంత దూరాన్నించి

అందిస్తుంది అమోఘంగా

వివరిస్తుంది విశేషంగా ॥కట్ట॥
టు

కొందరికి ఆనందహేల-మరి

కొందరికి ఎనలేని గోల

కొందరికి సంబరాలు-మరి

కొందరికి కంగారులు ॥కట్ట॥
టు

మంచీచెడులకు తోడునీడా

శుభాశుభాలకు లేదుతేడా

దూరం ఏమీలేదు ఎడాపెడా

కాలం అసలే లేదు చెడామడా ॥కట్ట॥
టు

17-1-1979

చిన్నారి

చింకి గుడ్డల చిన్నారి
చిలిపి మొహాన ఉన్నాది ॥చింకి॥

అందం ఉంది

చందం ఉంది

బంధం ఉంది—ఆ

నందం ఉంది ॥చింకి॥

దేహం మలినం

మనస్సు లలితం

కసీనికలు కాంతులు జిమ్ము

కరోకటక హృదయాలు వమ్ము ॥చింకి॥

మట్టిలోని మాణిక్యం

వరబట్టిన గాణిక్యం

తెలియదు దానికి చాణక్యం

తెలుసును బాగా చాకచక్యం ॥చింకి॥

18-1-1979

విరి బాలను

విరిబాలను-చిన్ని

విరిబాలను ॥విరిబాలను॥

అందగిస్తాను-ఆ

నందమిస్తాను

నందనవనం చేస్తాను-ప

నందు నిసాను ॥విరిబాలను॥

నెత్తావులు నింపుతాను

మత్తు హత్త గొల్పుతాను

ఇత్తునే గాని నే గోరను

వత్తునే గాని నే బారను ॥విరిబాలను॥

మకరంద మందిసాను

మాధుర్యం చేస్తాను

పరోపకారార్థం-కాని

జీవిత మిది వ్యర్థం ॥విరిబాలను॥

19-1-1979

కొవ్వొత్తి

కొవ్వొత్తిని నేను-ఒళ్లు కొవ్వుబట్టని
కొవ్వొత్తిని నేను ॥కొవ్వొత్తిని॥

విరజిమ్ముతాను విజ్ఞానపు వెలుగులు
పారదోలుతాను అజ్ఞానపు చీకటులు
చిన్ని వెన్నెల సస్నేరాలు
మానవ ముఖారవిందాలు ॥కొవ్వొత్తిని॥

చేదోడు వాదోడు నా ధ్యేయం
చెలిమి బలిమి చూపడం న్యాయం
ఆనంద తుందిలాలు
మనుజ హృదంతరాలు ॥కొవ్వొత్తిని॥

ఎవ్వరినీ యాచించను
దేనికీ పలవించను

నన్ను నేను దహించుకొంటాను
నన్ను పకరింప జేసు కొంటాను ॥కొవ్వొత్తిని॥

20-1-1979

మనస్సు లలితం

మనస్సు లలితం
దేహం కఠినం ॥మనస్సు॥

పరుల బాధల గాంచిన
కరుణ రసార్ద్రి మవ్వుతుంది
కన్నీటి ముత్యాలు రాలుస్తుంది
ముద్దుముద్దుగా మురిపిస్తుంది ॥మనస్సు॥

కర్కశుల గాంచిన
వజ్ర కాఠిన్యం అవ్వుతుంది
వంకర లొత్తుతుంది
బలాన్ని చూపుతుంది ॥మనస్సు॥

కూటికి లేనప్పుడు
కూలినాలికి సిద్ధం
కలిమి గలప్పుడు
కులుకడానికి సిద్ధం ॥మనస్సు॥

21-1-1979

కిసానులం

కిపానులం-జై
కిసానులం ॥కిసానులం॥

పొలాల నన్ని ట్రాక్టర్ల దున్నికాం
కళామయం భూతలం చేస్తాం
చెమటోడ్చి శ్రమిస్తాం
మునుముందుకు గమిసాం ॥కిసానులం॥

సహకార వ్యవపాయం సాగిస్తాం
నన్యవిప్లవం కొవసాగిస్తాం
నమకా మమతల్ని స్థాపిస్తాం
సాంఘిక దురన్యాయాన్ని ఎదిరిస్తాం ॥కిసానులం॥

పుడమి ఆనందపు డోల
నెత్తావుల పూవుల మాల
పరివ్యాప్త పరిమళాలహేల
సర్వజనకా సుషుప్తికి జోల ॥కిసానులం॥

22-1-1979

జవానులం

జవానులం-వీర

జవానులం ॥జవానులం॥

కదం తొక్కుతూ

పదం పాడుతూ

కదలి వెళ్లుతాం ॥జవానులం॥

ఎదురుపడ్డ వారిని

అదరక బెదరక

అదనున ఎదిరిస్తాం ॥జవానులం॥

అవసరమైతే చేస్తాం యుద్ధం

ఎంతటి త్యాగానికైనా సిద్ధం

అద్దంలా మనస్సు పరిశుద్ధం ॥జవానులం॥

23-1-1979

కష్ట జీవులం

కష్ట జీవులం—కాయ

కష్ట జీవులం ॥కష్ట॥

కండరాలు కరిగిస్తాం

బండరాలు పగలేస్తాం

రత్నాలు రాగడీస్తాం

ముత్యాల ముగ్గులేస్తాం ॥కష్ట॥

ఉన్నా లేకున్నా ఒకటే

తిన్నా తినకున్నా ఒకటే

ఎండా వానా ఒకటే

వెలుగు చీకటి ఒకటే ॥కష్ట॥

సంతృప్తి పడతాం సమయానుకూలంగా

సర్దుకుంటాం సాధించిన రీతిగా

సంతోష పడతాం సందర్భోచితంగా

సానుకూలం చేసుకుంటాం సమయోచితంగా ॥కష్ట॥

24-1-1979

విమానం

ఎవ్వుగ ఆకాశంలో,

రివ్వున దూసుక పోతుంది ॥ఎవ్వుగ॥

పక్షిలాగ దాని ఆకారం

కుక్షిలోన జన సందోహం

నిక్షేపంగా ఉంటుంది

లక్షణంగా వెళుతుంది ॥ఎవ్వుగ॥

రెండు రెక్కలు చక్కగా ఇరుపక్కల

గిరున తిరిగే ప్రొపెల్లర్ ముంగల

తుర్రుమనే పిట్టలాంటి తోక వెనకల

అందాల సుందర సుందిరం లోపల ॥ఎవ్వుగ॥

అనుకొన్న చోటికి అట్టే పోగలం

కావాలన్న చోటికి ఇట్టే రాగలం

దూరం దూరమై పోయింది

కాలం మన ఇరికి వచ్చింది ॥ఎవ్వుగ॥

25-1-1979

శ్రామికులం

శ్రామికులం–పారి

శ్రామికులం ॥శ్రామికులం॥

పారిశ్రామికపథం

దేశానికో ఆయుధం

నేడు పురోగమన విధం ॥శ్రామికులం॥

కష్టించి పనిచేయడం మా విధి

అధికోత్పత్తి మా పెన్నిధి

అది మానవ జాతికి మహానిధి ॥శ్రామికులం॥

పరిశ్రమలు చూపుతాయి మనప్రగతి

ఆర్థికంగా సాధించాలి పురోగతి

మార్చుకోవాలి మరెంతో మనగతి ॥శ్రామికులం॥

26-1-1979

జయమ్మ నీకు తెలుగుతల్లి

జయమ్మ నీకు తెలుగుతల్లీ ! వి !!వి!!

జయమ్మ నీకు వెలుగు తల్లీ ॥జయమ్మ॥

పెన్న, తుంగ, కృష్ణ, గోదావరి నదులు

మిన్నగ సిరులొసగే తెలుగు పెన్నిధులు ॥జయమ్మ॥

కవితిక్కన, యోగివేమన, గురజాడలు

తెలుగు జాతిని నడిపించే అడుగుజాడలు ॥జయమ్మ॥

అమరావతి, నాగార్జునకొండ, రామప్ప, లేపాక్షిశిల్పాలు

అమందానంద కందమైన తెలుగు కళాకల్పాలు ॥జయమ్మ॥

కృష్ణరాయ, కాటమరాయలకత్తి కటారులు

ధీభుజశక్తులతో వెలిగించాయి దిగ్దిగంతాలు ॥జయమ్మ॥

రుద్రమ్మ రాజనీతి, మల్లమ మాంచాలల పతిభక్తులు

బ్రహ్మన్న సమత, పొట్టి శ్రీరాముల ఆత్మార్పణలు

॥జయమ్మ॥

ఆ మహోక్తి యుక్తులు నీలో వెలుగ వలయు తెలుగుబాల

అందచందాలు ఆనంద మొలయవలయు తెలుగునేల

॥జయమ్మ॥

27-1-1979

రైలు

కూకుహూమంటూ కూతేస్తుంది
చుక్ చుక్ మంటూ కదలుతుంది ॥కూ కుహూ॥

ఎరుపు పచ్చ రంగుల సంకేతం
చెక్ బుక్ చెక్ బుక్ సంగీతం
బొగ్గూ నీళ్ళూ దాని ఆహారం
ఇంజన్‌లోని ఆవిరి ఊపిరి ॥కూ కుహూ॥

ఎర్రజెండా ఎత్తితే ఆగుతుంది
సంకేతపు గుండిస్తాడు మాస్టర్
గమనించి విసలిస్తాడు గార్డు
పచ్చజండా ఎత్తితే కదులుతుంది ॥కూ కుహూ॥

రకరకాల వ్యక్తుల్ని చేరుస్తుంది గమ్యం
చిన్న పెద్ద, దొంగాదొర, భేదమిక లేదు తారతమ్యం
ఒకనాడు దొరలకు మాత్రమే పరిమిత రమ్యం
ఈనాడు సర్వజనతా గమన కామ్యం ॥కూ కుహూ॥

విద్య విలసిల్లాలి

తొలగాలి తొలగాలి అజ్ఞానపు చీకటులు
వెలగాలి వెలగాలి విజ్ఞానంపు జ్యోతులు ॥తొలగాలి॥

ఒకనాడు గుళ్లు లేనివి లేవు ఊళ్లు
అలనాడు బళ్లుగా వెలశాయి గుళ్లు
ఈనాడు గుళ్లుకాదు కావాలి బళ్లు
చక్కటి గురు శిష్యబంధం వెలిసే బళ్లు ॥తొలగాలి॥

నిరక్షరాస్యతా నిర్మూలనం
కోసం నిర్బంధ విద్యావిధానం
దానితో వయోజన విద్యా విధానం
తెలుగు జాతి ఖ్యాతి వెలిగే విధానం ॥తొలగాలి॥

లింగ వయో భేదం లేక
జాతి మత వివక్ష లేక
కలమి లేమి వర్గ భేదం లేక
విద్య విలసిల్లాలి ఎదురు లేక ॥తొలగాలి॥

29-1-1979

వందనం పాఠశాలావ తల్లీ

వందనం పాఠశాలావ తల్లీ _శత
వందనం మా తేట తెలుగుతల్లీ ॥వందనం॥

విజ్ఞానపు నిధి తెలుగు పాఠశాల
సాటిలేని తెలివితేటల తెలుగుబాల
సిరిసంపద కళల కాణాచి తెలుగునేల
తిరుగులేక తరుగులేక వెలుగునేల ॥వందనం॥

రాముడు రహీమ్ క్రీస్తులు
జాతిమత రహితులైన దోస్తులు
కావాలి బాలలందరు నేస్తులు
పురోగమించాలి దేశస్థులు !!వందనం!!

ధీ భుజశక్తులు వెలయించిన జాతి
కలము కత్తి కళాకలనలు వెలిగించిన జాతి
త్యాగ భోగాలు సిద్ధింపజేసిన తెలుగు జాతి
అందరికీ ఆదర్శప్రాయమై వెలుగు జాతి !!వందనం!!

30-1-1979

గడియారం

టికు టికు టికు టికు మని వినిపిస్తుంది శబ్దం
టక్కున ఆగిందంటే అంతా నిశ్శబ్దం ॥టికుటికు॥

ఎరుగుదురా మీరు దీని తమాషా
మొహంలో పొట్టి పొడుగు రెండుచేతులు
పొట్టేమో గంటలు పొడుగు నిముషాలు ॥టికుటికు॥

అరవై సెకండ్లు ఒక నిముషం
అరవై నిముషాలు ఒక గంట ॥టికుటికు॥

ఇరవైనాలుగు గంటలు ఒక దినం
ముప్పైదినాలు ఒక మాసం
పన్నెండు మాసాలు ఒక వత్సరం ॥టికుటికు॥

కాల గమనాన్ని మనకు తెలుపుతుంది
కనువిప్పును మనకు కలిగిస్తుంది
కార్యాల్లో మనల్ని నిమగ్నుల్ని చేస్తుంది ॥టికుటికు॥

కాలం అంతం చూపుతానంటుంది – కానీ
కాలం అనంతం, ఆగదంటుంది
కాలం వ్యర్థం చేయవద్దంటుంది ॥టికుటికు॥

31-1-1979

విద్యుత్తు

మీట నొక్కితే చాలు వెన్నెల
కటిక చీకటి పటాపంచలు
అంతటా వెలుగు వెలుగులు
అంతటా పట్ట పగలు ॥మీట॥
సహజ జలపాతం వల్లగానీ
నదికి ఆనకట్ట కట్టిగానీ
ఉత్పత్తి చేస్తాకి శక్తి
దీని పేరే విద్యుత్ శక్తి ॥మీట॥
మీట నొక్కితే చాలు
ఫాన్‌కి ప్రాణం వస్తుంది
మండు వేసవి హాయినిస్తుంది ॥మీట॥
మీట నొక్కిన చాలు ఆకాశవాణి
మాటాపాటలు కతాకవితలు వినిపిస్తుంది
మనకు విజ్ఞాన వినోదాలు కలిగిస్తుంది ॥మీట॥
మీట నొక్కటమే తరువాయి
సినిమా, రైలు, ట్రామును నడుస్తాయి
చిన్న పెద్ద పరిశ్రమలు పనిచేస్తాయి
దేశ పురోగతికి ఉపకరిస్తాయి ॥మీట॥
ఇది ప్రకృతిపై మానవుడు సాధించిన విజయం
విస్తరిల్లిన విజ్ఞాన ఘన విజయం
మానవాభ్యుదయానికి కావాలి జయం ॥మీట॥

1-2-1979

ఫోన్

తిరుగుతుంది గిర గిర గిర గిర
ఇస్తుంది గాలి చర చర చర చర ॥తిరుగు॥

కాదిది అల్లరి చిల్లరి గాలి
హాయినిస్తుంది మండే వేసవిని ॥తిరుగు॥

మాయ మవుతాయి చెమట బిందువులు
తొలగి పోతాయి చెమట వాసనలు ॥తిరుగు॥

అపనయింప జేస్తుంది శ్రమని
హాయిగా కలిగిస్తుంది నిద్రని ॥తిరుగు॥

ఎంతటిదో విద్యుత్తు ప్రభావం
వింత కదా మన మేథోజ్ఞానం. ॥తిరుగు॥

2_2_1979

జనతా బస్సు

జనతా బస్సు—సర్వ
జనతా బస్సు ॥జనతా॥

ఒకనాడు గుర్రాలు బళ్లు వాహనాలు
ఈనాడు చక్కటి బస్సులు వాహనాలు ॥జనతా॥

ఒకనాడు పాదాలు తప్ప లేదు వాహనయోగం
ఈనాడు చాలా మందికి కలిగింది వాహనయోగం ।జనతా।

ఇందులో ప్రయాణీకు లెవరున్నా కూడా
అందరూ సమానమే గాని లేదు తేడా ॥జనతా॥

ప్రయణానికి కలిగిన సౌకర్యం
ప్రగతి సాధించిన ఘనకార్యం ॥జనతా॥

3_2_1979

అహా అద్భుతం

అహో అద్భుతం మానవపురోగతి

మహాద్భుతం విజ్ఞానపు ప్రగతి ॥అహో॥

మానవుడు సృజించాడు మారణాయుధాలు

మసికాగలవు నిమిషంలో సమస్తదేశాలు ॥అహో॥

ఆటం బాంబులు హైడ్రోజన్ బాంబులు

అంత్యంత శక్తి మంతమైన మిస్సైలులు ॥అహా॥

విజ్ఞాన శాస్త్రం కూర్చాలి మానవుని మనుగడకు శ్రేయస్సు

వినాశం తొలగి కలుగుతుంది మానవాళికి యశస్సు ॥అహో॥

తాండవించాలి శాంతి సౌఖ్యాలు జగమంతా

తరగని విరగని అమితానందం విశ్వమంతా ॥అహో॥

4_2_1979

కలసి ఆడుదాం

కలసి ఆడుదాం—ఒకరికొకరుగా
వలసి పాడుదాం ॥కలసి॥

ఉరకలు వేస్తూంది ఉత్సాహం
ఉబలాటం చేస్తూంది ఉల్లాసం ॥కలసి॥

మనకందరకూ లేదు తేడా
మనసుందరమూ జోడుగూడా ॥కలసి॥

కలిసి సాధిద్దాం సమతా
తలచి పెంచుదాం మమతా ॥కలసి॥

అంటరానితనాన్ని మంట కలుపుదాం
అంతటా సమైక్య సమ భావం నలపుదాం కలసి॥

5—2—1979

సమానమే

సమానమే ఎనసమున్నతమూ
సమానమే ॥సమానమే॥

ఒకడుమంచి చొక్కావాడు
ఒకడు చింకి చొక్కావాడు
ఒకడు చక్కటి బెల్ బాటమ్ వాడు
ఒకడు డాగుల నిక్కర వాడు ॥సమానమే॥

మంచిగుడ్డల అమ్మాయి
మలీన దుస్తుల అమ్మాయి
తలదువ్వుకున్న అమ్మాయి
విరబోసుకున్న అమ్మాయి ॥సమానమే॥

మనమంతా అన్నాతమ్ముళ్ళం
మనమంతా అక్కాచెల్లెళ్ళం
మనమంతా అన్నా చెల్లెళ్ళం
మనమంతా అక్కాతమ్ముళ్ళం ॥సమానమే॥

6-2-1979

సేవాపరం

సేవాపరులం—పర
సేవానిరతులం ॥సేవాపరులం॥

కూడులేక
గూడులేక
గుడ్డలేక
మాడే దీనుల ॥సేవాపరులం॥

తిండిలేక
కండలేక
అండలేక
నలిగే హీనుల ॥సేవాపరులం॥

హాయిలేక
శాంతిలేక
క్రాంతిలేక
కృశించే జీవుల ॥సేవాపరులం॥

7-2-1979

వందనం కళాశాలావతల్లీ

వందనం కళాశాలామతల్లీ
సుందరతరవిద్యా కల్పవల్లీ ॥వందనం॥

కళాకాంతుల కాణాచి
విద్యా వినయాల వీపుంచి
సరస సహజీవన సమంచి
త సంచితము జేయుమా మించి ॥వందనం॥

ఉత్తమ జ్ఞాన సంపన్నులు గురులు
సదాసక్తి పరులు శిష్యవరులు
ఉభయ తారకము కాగావరలు
నీడగు విన్నాణంపు సిరులు ॥వందనం॥

ఓరిమి కూరిమినొసగు మామమతా
నెమ్మదిని దయసేయుమా సమతా
చేకూర్చుమా మాలో సఖ్యతా
తనంత తావెలము మాలో ఐక్యతా ॥వందనం॥

8-2-1979

సినిమా

చలన చిత్రం దీని పేరు
రకరకాల వ్యక్తులు
రంగు రంగుల బొమ్మలు
అచ్చమైన జీవితం
స్వేచ్ఛగా వర్ణితం ॥చలనచిత్రం॥

ఒకనాడిది మూకీ
ఈ నాడిది టాకీ
నిరుపేదకు విలాసం
నిముషంలో దరహాసం ॥చలనచిత్రం॥

ఆనందాన్నిస్తుంది
ఆలోచింప జేస్తుంది
వినోద మిస్తుంది
విజ్ఞానం కలిగిస్తుంది ॥చలనచిత్రం॥

పెద్దలకు పిన్నలకు
చదువుగల, లేనివారికి
ఆడామగా తేడాలేక
అందిస్తుంది ఆనందం ॥చలనచిత్రం॥

9-2-1979

జేజేలు మా పాఠశాలా

జేజేలు మాపాఠశాలా

జేజేలు విద్యావిశాలా ॥జేజేలు॥

విద్యా వినయమ్ములు

బుద్ధి జ్ఞానమ్ములు

శుద్ధి వివేకమ్ములు

ఒసగుమా సద్గుణమ్ములు ॥జేజేలు॥

మమతా మమకారం

సమతా సహకారం

సఖ్యం సద్భావం

దయసేయుమా వరం ॥జేజేలు॥

శాంతి సౌఖ్యాలు

దయా దాక్షిణ్యాలు

ధర్మ న్యాయాలు

ఇమ్మా వేవేలు ॥జేజేలు॥

10-2-1979

వందనమమ్మా పాఠశాలా

వందన మమ్మా పాఠశాలా

సుందరమమ్మా నీదులీల ॥వందన॥

చదువు సంజెలు

తెలివి తేటలు

వెలయ నిమ్మా ॥వందన॥

ఉత్సాహము ఊగగా

ఉల్లాసము తూగగా

ఆనంద మిమ్మా ॥వందన॥

మంచి అనే చెట్టును

మమత అనే నీరోసి

పెంచగా శక్తి నిమ్మా ॥వందన॥

కలసిమెలసి అంబరమూ

కలతలేక పాడి ఆడగా

దయ సేయుమా సదా ॥వందన॥

11-2-1979

అంతరిక్ష యానం

అంతరిక్షయానం - అనంతమైన
అంతరిక్ష యానం ॥అంతరిక్ష॥

పూర్వం ఉండేవి పుష్పక విమానాదులు
అని వాకొంటున్నాయి మనపురాణాదులు
కలలాంటి వీన్ని నిక్కువ
మొనరించాయి స్పుత్నిక్కులు ॥అంతరిక్ష॥

రోదసిలో ప్రయాణిస్తుంది వ్యోమనౌక
తిరుగుతుంది భూమి చుట్టూ తిరుగులేక
ఏగ్రహాన్నైనా సమీపించగలదు
వాతావరణ కీర్తి తెలుపగలదు ॥అంతరిక్ష॥

చంద్రుని ఉపరితలం పై దిగింది వ్యోమనౌక
చంద్రునిపై కాలిడి మనుజుడు నాటాడు పతాక
ఇది విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి ప్రతీక
ఇది మానవ మేధో జ్ఞానానికి జయపతాక ॥అంతరిక్ష॥

21-2-1979

పరుల కోసమే

కన్నారా మీ రెపుడైనా
కళ్లారా తేన టీగను ॥కన్నారా॥

రంగురంగుల పూవులు
రక రకాల పూవులు
పైనివాలుతుంది మోదమున
పీల్చుతుంది మకరందాన్ని ॥కన్నారా॥

భద్రపరుస్తుంది తేనె తెట్టులో
పరుల కందిస్తుంది తేనెపట్టులో
పరుల కోసమే మన శకీరమన్నసీతి
తెలుపుతుంది మనకందరికీ ఈరీతి ॥కన్నారా॥

18-4-79

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc ... ೭೫೧
Date ...
CUDDAPAH.

చిట్టి చీమ

చూశారా చిట్టి చీమను
చుట్టూతా తిరిగే చీమను ॥చూశారా॥

తీరిక లేదు సుంత
నిలకడ లేదు-ఇంత
తిరుగుతూ ఉంటుంది వింత
శ్రమించడమే దాని చింత ॥చూశారా॥

వెళ్లదు ఎప్పుడూ ఒక్కటి
వెళతాయి ఒక కుంబడి ఒకటి
సంఘీ భావము నేర్పుతుంది చీమ
చక్కగాను నేర్చాలి మనం ఎంతో శ్రేయం ॥చూశారా॥

19_4_1979

తాతకు దగ్గులు

తాతయ్యా మరి వింటావా
తమాషా కథ చెబుతాగా ॥తాతయ్యా॥

నీవేనా ఎప్పుడూ
నే చెబుతాగా ఇప్పుడు
అక్కర్లేదు చప్పుడు ॥తాతయ్యా॥

గంపకింది పిల్లి ఏమిటి తాతయ్యా అంటే
అప్పగించావు పాఠం ఆచారం అంటూ
తద్దినానికి గంపకింద పిల్లికీ ఏమిసంబంధం
చేసేపనికీ ఈ కారణానికి ఏమి అనుబంధం ॥తాతయ్యా॥

ఎద్దు లాగ లాగుతున్నాడు వాడు రిక్షా
మొద్దులాంటి వాడి కేమిటికి శిక్షా
మనిషికీ మనిషికీ మధ్య ఎందుకీ కక్షా
ఈ యాంత్రిక యుగంలో కల్పించాలి రక్షా ॥తాతయ్యా॥

20-4-1979

మన కోసమే

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc 249
Date ...
CUDDAPAH.

మనకోసమే — ఇదంతా

మన అందరికోసమే ॥మనకోసమే॥

గాలిపీస్తూంది అన్ని చోట్లా సమంగా

చందమామ ఇస్తుంది వెన్నెల చల్లగా

అనుభవిద్దాం మనమంతా ॥మనకోసమే॥

చిలుక పలుకుతూంది మధుర మంజులంగా

కోయిల పాడుతూంది పంచమ స్వరంలో

ఆనందిద్దాం మనమంతా ॥మనకోసమే॥

జీవుడికన్నిటికీ సమానమే జననం

ప్రాణుల కన్నిటికి సమానమే మరణం

కలసి జీవిద్దాం మనమంతా ॥మనకోసమే॥

21-4-1979

ఆరోగ్యమే మహాభాగ్యం

కావాలి జాగ్రత్త - ముసుముందే
పడాలి జాగ్రత్త ॥కావాలి॥

మన ఆరోగ్యం
మహా భాగ్యం
మంచి ఆరోగ్యంలేదు ?
మహాభాగ్యం కొరగాదు ॥కావాలి॥

ఈనాటి బాలలు
కేపటి పౌరులు
బాలల ఆరోగ్యం
దేశపు సౌభాగ్యం ॥కావాలి॥

కాపాడాలి బాలల ఆరోగ్యం
రక్షించాలి దేశ సౌభాగ్యం
ఇవ్వాలి పౌష్టికాహార పదార్థాలు
ఒసగాలి చక్కటి ఔషధాలు ॥కావాలి॥

22-4-1979



డాక్టర్ ఎస్. గంగప్పగారి

BALA GEYALU

Price Rs. 5-00

ఇతర రచనలు

అచ్చయినవి :

కోలాచలం శ్రీనివాసరావు - నాటక సాహిత్య సమాలోచనము
(పిహెచ్. డి. పట్టం పొందిన సిద్ధాంత గ్రంథం)
క్షేత్రయ్య పద సాహిత్యం (ఆం. ప్ర. సాహిత్య అకాడమీ
బహుమతి పొందిన గ్రంథం)
సారంగపాణి పదసాహిత్యం(తి.తి.దేవస్థానం ఆర్థిక సాహాయ్యంతో ప్రచురితం)
కోలాచలం శ్రీనివాసరావు (ఆం. ప్ర. సంగీత నాటక అకాడమీ ప్రచురణ)
ప్రసంగ సాహితి (రేడియో ప్రసంగ వ్యాసాలు-తెలుగునాడు ప్రచురణలు)
తెలుగుదేశపు జానపదగీతాలు (ఆం. ప్ర. సమాచార,
పౌరసంబంధశాఖ ప్రచురణ)
క్షేత్రయ్య (ఆం ప్ర. సమాచార, పౌరసంబంధశాఖ ప్రచురణ)
సుహాసినీ హాసం (సాంఘిక నవల)
కమర్షియల్ ప్రాక్టీసు, సెక్రెటేరియల్ కోర్సు, భాగాలు I, II
, తెలుగు అకాడమీ ప్రచురణ)
నారాయణ శతజయంతి
చురణ)